క్లుప్తంగా

లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు



అలంకరణలో లక్ష్మీ చెన్నకేశవస్వామి

తాడిమర్రి: స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి విగ్రహానికి వెండి ఆభరణాలు తొడిగి, పూలమాలలతో అలంకరించారు. అనంతరం భక్తులు కొబ్బరి కాయలు కొట్టి పూజలు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఏకపాదంపల్లి, నార్శింపల్లి గ్రామాల్లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

గదుల నిర్మాణానికి భూమి పూజ

నల్లచెరువు: పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన గదుల నిర్మాణానికి శనివారం ఆలయ కమిటీ చైర్మన్ దేవరింటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. అవసరమైన నిధులను సకాలంలో అందించాలని దాతలను కోరారు.

భక్తులతో కిటకిటలాడిన 'ఖాద్రీ'



ఖాద్రీశుడి దర్శనానికి క్యూలైన్‌లో వెళ్తున్న భక్తులు

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, కడప, చిత్తూరు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్‌లో వెళ్లి ఖాద్రీశుడిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విశ్రాంత హెచ్‌ఎం వెంకటరామప్ప మృతి



పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పిచ్చల వెంకటరామప్ప(90) శనివారం బుక్కపట్నం మండలం జానకంపల్లిలోని స్వగృహంలో మృతి చెందారు. ఈయనకు భార్య గౌరమ్మ, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వెంకటరామప్పకు వైఎస్సార్, సీఎం జగన్ అన్నా ఎనలేని అభిమానం. వైఎస్సార్ మరణించినప్పుడు కవితలు రూపంలో సంతాపాన్ని తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి హాకీ పోటీలు



తలపడుతున్న గుంటూరు, శ్రీకాకుళం క్రీడాకారులు

ధర్మవరం రూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం రెండవ రోజు కూడా రాష్ట్రస్థాయి హాకీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. శనివారం ఉదయం వర్షం రావడంతో మధ్యాహ్నం పోటీలను నిర్వహించారు. ముందుగా గుంటూరు, శ్రీకాకుళం జట్లు తలపడగా.. గుంటూరు 5-4 గోల్స్ తేడాతో విజేతగా నిలిచింది. అదే విధంగా నెల్లూరు, కాకినాడ జట్లు తలపడగా 10-0 గోల్స్ తేడాతో కాకినాడ విజేతగా నిలిచింది. అలాగే తిరుపతి, ప్రకాశం జట్లు తలపడగా 10-0 గోల్స్ తేడాతో తిరుపతి జట్టు విజేతగా నిలిచింది. అనంతపురం, విజయనగరం జట్లు తలపడగా 4-1 గోల్స్ తేడాతో అనంతపురం జట్టు విజేతగా నిలిచింది. అలాగే విశాఖ పట్నం, కర్నూలు జట్లు తలపడగా 6-0 గోల్స్ తేడాతో విశాఖపట్నం గెలుపొందింది. కార్యక్రమంలో హాకీ అసోషియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ సూర్య ప్రకాష్, అసోసియేషన్ ప్రతినిధులు ఉడుముల రామచంద్ర, ఉకా అశ్వర్థనారాయణ, కట్టం వీరనారాయణ, పీఈటీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఓబిలేసు, ధర్మవరం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మదన్‌మోహన్, అస్లాం, పీఈటీలు పాల్గొన్నారు.

రంజాన్ సందడి



ధర్మవరం రూరల్: ముస్లింలతో కలసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



కదిరి: ముస్లిం మతపెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

కదిరి: కదిరి, పరిసర మండలాల్లో ముస్లిం మైనారిటీలు శనివారం పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కదిరి పట్టణంలోని అక్బరియా మసీదు ఈద్గా మైదానం ముస్లిం మైనార్టీలతో కిటకిటలాడిపోయింది. 10 ఎకరాలకు పైగా వున్న ఆ ప్రాంగణం ప్రార్థనలకు సరిపోలేదు. దీంతో ఎప్పటిలాగానే కదిరి–బెంగళూరు రహదారిపై కూడా కొందరు ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఉదయాన్నే ముస్లింలతో కలిసి ఈద్గా మైదానం వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం కుల, మతాలకు అతీతంగా 'ఈద్ ముబారక్' అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ప్రార్థనలు ముగిసే వరకూ పోలీసులు పట్టణంలో ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. ఆ దారిగుండా వాహనాలు వెళ్లకుండా దారి మళ్లించారు.

నల్లచెరువు: జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ అమీర్ ఖాన్, మసీద్ ముతవలి బట్టీ హైదర్‌వలి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అమడగూరు: అమడగూరు, మహమ్మదాబాద్, తుమ్మల గ్రామాల్లోని మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

పుట్టపర్తి టౌన్: నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ముగిశాయి. శనివారం జిల్లా వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈద్గాలో ఇమామ్ దైవ సందేశాన్ని వినిపించారు. అనంతరం ప్రత్యేక నమాజ్ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. మత ఆచారాల ప్రకారం ప్రతి ముస్లిం రంజాన్ పండుగ రోజు ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్ చేయాలనానరు. ఈద్గాలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొంటే పుణ్యం దక్కుతుందన్నారు. ఈద్గాలకు ఒక దారిలో వెళ్లి, మరోదారిలో రాదవాలన్నదే ప్రవక్త సందేమన్నారు.

ధర్మవరం రూరల్: పట్టణంలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఈద్ ముబారక్ తెలిపారు.

ఓడీ చెరువు: పలు గ్రామాల నుంచి ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముతవల్లి అల్లాబకాష్ రంజాన్ విశిష్టతను తెలిపారు. అనంతరం పలువురు ముస్లింలు పేదలకు డబ్బు, వస్త్రదానం చేశారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

బత్తలపల్లి: మండలంలోని వెంకటగారిపల్లి, మాల్యవంతం, ఎం.చెర్లోపల్లి, రామాపురం, అనంతసాగరం, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, ముస్టూరు, పోట్లమర్రి, గంటాపురం, డి.చెర్లోపల్లి, ఓబుళాపురం తదితర గ్రామాలకు చెందిన ముస్లింలు బత్తలపల్లిలోని మదీనా, జామీయా, నూర్జానీ మసీదుల్లో ప్రార్థనలు చేశారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు తదితరులు ఈద్గా మైదనాలకు వెళ్లి, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు కరీంసాబ్, బాబ్‌జాన్, అబ్దుల్ రజాక్, టైలర్ బాబా, మౌళా, కాశీంవలి, జిక్రీయా, దాదాఫీర్, చికెన్ దాదా, అలీమౌళా, హసన్‌వలీ, షాషా, ఉప సర్పంచు కోటి గోఫీనాథ్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కోటి సురేష్, మదీనా, జామీయా, నూరానీయా మసీదులకు చెందిన ముతవల్లి కరీంసాబ్, మత పెద్దలు సులేమాన్, మాబాషా, కాశీంసాబ్, సత్తార్, జీలాని, బాబాజాన్, షేక్షావలి, షాను, జిక్రియా, టైలర్ బాబా, బాబు, దస్తగిరి సాబ్, షాషా, మక్బుల్, బాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని దాడితోట, ఎం.అగ్రహారం, పిన్నదరి, శివంపల్లి, చిల్లకొండయ్య పల్లి, నార్శింపల్లి తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకున్నారు. జామియా మసీదు వద్ద నుంచి ఉదయం 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఈద్గా వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనల అనంతరం మత గురువు రంజాన్ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు బాబాఫక్రుద్దీన్, హోటల్ మహబాషా, ఇస్మాయిల్, షబ్బీర్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: కదిరి, పెనుకొండ రోడ్లలో ఉన్న ఈద్గా మైదానాల్లో ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేశారు. అంతకుముందు పట్టణ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని గాండ్లపెంట, మలమీదపల్లి, కమతంపల్లి, కటారుపల్లి, తూపల్లి, కటకంవారిపల్లి,జీనులకుంట, రెక్కమాను, తాళ్లకాల్వ, తదితర గ్రామాల్లో 'ఈదుల్–ఫితర్' పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని సూచించారు.

నల్లమాడ: మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నల్లమాడలోని ముస్లింలు ర్యాలీగా వైఎస్సార్ కూడలికి చేరుకొని అక్కడ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు దానధర్మాలు చేశారు. అలాగే పులగంపల్లి, దొన్నికోట, కురుమాల, చౌటకుంటపల్లి, గోపేపల్లి, నల్లసింగయ్యగారిపల్లి, రెడ్డిపల్లి, తిప్పయ్యగారిపల్లి, చారుపల్లి, మీసాలవాండ్లపల్లి, వేళ్లమద్ది, వంకరకుంట గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తనకల్లు: మండల కేంద్రంతో పాటు కొక్కంటి క్రాస్, కోటూరు, దుగినేపల్లి, బొంతలపల్లి, మారప్పగారి పల్లి, కొక్కంటి, చీటకిమానిపల్లి, బిక్లారివాండ్లపల్లి తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. మత గురువులు పవిత్ర ఖురాన్ సారాంశాన్ని తెలియజేశారు.

ఎన్పీకుంట/తలుపుల: ప్రేమ, దయ సమ్మిళితమే అల్లాహ్ తత్వమని మత గురువులు పేర్కొన్నారు. ఎన్పీకుంట మండల వ్యాప్తంగా ఈద్–ఉల్–ఫిత్ర్ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాసదీక్షల అనంతరం శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనంతో ఉపవాసాలు విరమించారు. ఈద్–ఉల్–ఫిత్ర్ పండుగ సందర్భంగా ఉదయం ఫజ్ర్ నమాజ్ నుంచే ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తలుపుల మండలం కుమ్మరపేటలోని ఈద్గా మైదానంలో మత పెద్ద అల్లాబకాష్ ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు.

కనగానపల్లి: మండలంలోని మామిళ్లపల్లి, తగరకుంట, తూంచర్ల, నరసంపల్లి, కుర్లపల్లి గ్రామాల్లో మసీదుల వందలాదిగా ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాస పవిత్ర, ఉపవాస దీక్షల గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు.

రామగిరి: పేరూరు, మాదాపురం, నసనకోట, రామగిరి, కుంటిమద్ది, పోలేపల్లి, పెద్దకొండాపురం పంచాయతీల్లోని గ్రామాల్లో నమాజ్ కట్టల వద్దకు కువెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



బత్తలపల్లి: ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు చెబుతున్న ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు



తనకల్లు: ఈద్గా వద్ద ఖురాన్ సారాంశాన్ని వివరిస్తున్న మౌలానా



గాండ్లపెంట: సాముహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పుట్టపర్తి పట్టణంలోని ఓ మసీదులో..



ఎన్పీకుంట: మతగురువు సందేశం వింటున్న ముస్లింలు



ఓడీ చెరువు: ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు



తాడిమర్రి: దువా చేస్తున్న దృశ్యం



ముదిగుబ్బ: ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు

జగనన్నతోనే పేదల జీవితాలకు భరోసా



బత్తలపల్లి: అప్పరాచెరువులో కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నల్లచెరువు: దేవిరెడ్డిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారుల అనుమతితో ఇంటి డోర్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను నమోదు చేసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం.. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఇలా మంచి చేసే ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని ప్రజలు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, సచివాలయ కన్వీనర్ రాజవీరారెడ్డి, మనోహర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, బండి వీరనారప్ప, అంకె వీరనారప్ప, దివాకరరెడ్డి, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

దేవిరెడ్డిపల్లిలో..

నల్లచెరువు: మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లిలో శనివారం సింగిల్ విండో డైరెక్టర్ జొన్నా ఆదిమూర్తి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం లబ్ధిదారుల మొబైల్ ఫోన్ నుంచి 8296082960 నంబర్‌కు కాల్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో వలంటీర్లు పోలం యశోద, భార్గవి, గృహసారథులు మహబూబ్ బాషా, అమ్మాజి, బావాజి, రమీజ సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

ఓడీ చెరువు: సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో రెండో సారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కన్వీనర్ చెన్నారెడ్డి, నాయకులు శివరాం నాయుడు, సూర్యనారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు వలంటీర్లు, గృహసారథులతో కలసి ఇంటింటా కరపత్రాలు అందచేశారు. ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు తెలుసుకుని, నమోదు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంజునాథ నాయుడు, మునీందర్ నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు: మండల పరిధిలోని తవళం ఆంజనేయ స్వామి ఎద్దుల పరుష సందర్భంగా శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి రాతిదూలం పోటీలను ప్రారంభించారు. తొలుత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన ఈ పోటీలను తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అనంతరం వృషభాల యజమానులకు బహుమతులు అందజేశారు. ఈనెల 23, 24 తేదీల్లో రాత్రి అశ్వవాహనం, చంద్రప్రభ వాహనంలో ఆంజనేయ స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 25వ తేదీన బ్రహ్మరథోత్సవంలో భాగంగా తేరు మహోత్సవాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులనాయుడు, దుస్సానీ నీలకంఠారెడ్డి, శ్రీహరిరెడ్డి, బీరప్ప, శ్రీనివాసులు, జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ జలకళ'పై సోషల్ ఆడిట్



జానకంపల్లిలో రైతు నాగిరెడ్డి బోరు కొలతలు తీసుకుంటున్న దృశ్యం

పుట్టపర్తి: పేద రైతుల పొలాల్లో వైఎస్సార్ జలకళ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున బోర్లు వేయించిన వేసిన విషయం తెలిసిందే. శనివారం బుక్కపట్నం మండలంలోని పలు గ్రామాల్లో 'వైఎస్సార్ జలకళ'పై జియాలజిస్టులు, సిబ్బంది సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు ఏపీఎం రామకృష్ణారెడ్డి తెలిపారు. బోరు కొలతలు, కేసింగ్ పైపు ఎంత మేరకు వేశారు? తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ మానిటర్ లోకేష్‌రెడ్డి, డీఆర్‌పీ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

కురుబలపై దాడులు చేస్తే సహించేది లేదు

కనగానపల్లి: కురుబలపై దాడులు చేస్తే సహించేది లేదని రాష్ట్ర కురుబ యువజన సంఘం అధ్యక్షుడు వసికేరి రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని తల్లిమడుగులలో ఇటీవల కురుబ నారాయణస్వామి, శారదమ్మలపై స్థానిక టీడీపీ నాయకులు దాడి చేసిన విషయం తెలిసిందే. శనివారం రాష్ట్ర, జిల్లా కురుబ యువజన సంఘం నాయకులు గ్రామానికి వచ్చి బాధితులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని స్థల వివాదాన్ని అడ్డుపెట్టుకొని స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు కురుబలపై దాడులకు పాల్పడినట్లు తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఈవిషయాన్ని రాజకీయం చేస్తూ కురుబలను రౌడీలుగా పోల్చడం సరికాదన్నారు. కురుబలకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంతో మంచి పేరు ఉందని, మా అండదండలతోనే గతంలో రాజకీయ పదవులు అనుభవించారన్న విషయాన్ని ఆమె మర్చిపోయి మాట్లాడుతున్నారన్నారు. అనంతరం కనగానపల్లి పోలీస్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ యువజన సంఘం ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు పామాల రాజశేఖర్, నాయకులు కప్పల సుదర్శన్, బండికుమార్, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో రేకుల షెడ్డు ఏర్పాటు

ముదిగుబ్బ: మండల పరిధిలోని చెంచుగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏపీసీపీడీసీఎల్ సీజీఎం రెడ్డం నారాయణరెడ్డి రూ.30 వేల సొంత నిధులను వెచ్చించి విద్యార్థుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు నగోజీరావు, సరితాల కుల్లాయప్ప, గౌషియా తదితరులు దాత రెడ్డం నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు